# నమస్తే తెలంగాణ

## కామారెడ్డి

10 | నిజామాబాద్, సోమవారం 9 డిసెంబర్ 2024 | KAMAREDDY




## మరిన్ని ఆటోషోలు నిర్వహించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

### రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజి రెడ్డి గోవర్ధన్

ఖలీల్‌వాడి, డిసెంబర్ 8 : జిల్లాకేంద్రంలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోషో విజయవంతమైందని, ఇలాంటి ఆటోషోలు మరిన్ని నిర్వహించాలని ఆర్టీసీ మాజీ చైర్మన్, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆటోషోను ఆదివారం సాయంత్రం సందర్శించిన బాజిరెడ్డి.. స్టాళ్లలో ఏర్పాటు చేసిన కార్లు, బైక్‌లను పరిశీలించారు. ఎలక్ట్రికల్ వాహనాలతోపాటు అత్యాధునిక టెక్నాలజీ వాహనాలు సైతం అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. అన్ని వాహనాల కంపెనీల వారు ఆటోషోలో స్టాళ్లను ఏర్పాటు చేయడం బాగున్నదని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేకు అభినందనలు తెలిపారు. నిజామాబాద్‌లో దుబాయి స్థాయిలో ఆటోషో నిర్వహించడం అద్భుతంగా ఉందని ధర్పల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కార్యక్రమంలో సన్‌రైజ్ కియా మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మహిపాల్‌రెడ్డి, నమస్తేతెలంగాణ బ్రాంచ్‌మేనేజర్ గడ్డి ధర్మరాజు, బ్యూరో ఇన్‌చార్జి జూపల్లి రమేశ్‌రావు, ఏడీవీటీ మేనేజర్ కె. శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

**మహిళలకు రూ.2,500తో పాటు స్కూటీ ఇవ్వాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మహిళలకు రూ. 2500తోపాటు స్కూటీ అందించాలని డిమాండ్ చేశారు.



మారుతీ డిజైర్ కారును టెస్ట్ డ్రైవ్ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్



ఆటో షోలో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి

# ఆటోషో గ్రాండ్ సక్సెస్

### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నగరవాసులు

- రెండురోజులపాటు కొనసాగిన వాహనాల ప్రదర్శన
- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహణ
- సందడిగా మారిన పాత కలెక్టరేట్ మైదానం

ఖలీల్‌వాడి, డిసెంబర్ 8: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోషో విజయవంతమైంది. ఆటోషోను శనివారం నగర మేయర్ నీతూకిరణ్ ప్రారంభించగా.. ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది. ఆటోషోలో ప్రదర్శించిన వాహనాలను నగరవాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అన్ని కంపెనీలకు చెందిన వాహనాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి ప్రదర్శించారు. సందర్శకులు స్టాళ్లలో బ్రాండెడ్ కంపెనీలకు చెందిన ద్విచక్రవాహనాలు, కార్లను పరిశీలించారు. కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వాహనాల ధరలను తెలుసుకున్నారు. ఆటోషోలో మొత్తం 16 స్టాల్స్ ఏర్పాటు చేయగా.. కొనుగోలుదారులు కార్లు, బైక్‌లు, ఎలక్ట్రానిక్ కార్లు, బైక్‌లు, స్కూటీలను బుకింగ్ చేసుకున్నారు. బైక్, స్కూటీ ధరలు రూ. 80 వేల నుంచి రూ. 4 లక్షల వరకు ఉండగా.. కార్లు మాత్రం రూ. 7 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు అందుబాటులో ఉంచారు. చాలా మంది టెస్ట్ డ్రైవింగ్ చేస్తూ వాహనాల పనితీరును తెలుసుకొన్నారు. ఆటోషో ప్రాంగణం ఉదయం నుంచి సాయంత్రం వరకు సందర్శకులతో కిటకిటలాడింది.



టీవీఎస్ క్యూబ్ వాహనాన్ని టెస్ట్ డ్రైవ్ చేస్తున్న మహిళ



టీవీఎస్ బైక్‌ను పరిశీలిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్




లక్కీ విజిటర్ డ్రాలో గెలుపొందిన నవీన్‌కు బహుమతిని అందజేస్తున్న కియా షోరూం ఎండీ రవికిరణ్ గౌడ్, నమస్తే తెలంగాణ సిబ్బంది



కొనుగోలుదారులకు రాయల్ ఎన్‌ఫీల్డ్ కీ అందజేస్తున్న నమస్తే తెలంగాణ బీఎం ధర్మరాజు, కంపెనీ ప్రతినిధులు




కియా కారును బుక్ చేసుకున్న సందర్శకుడు..



హోండా యాక్టివా కొనుగోలు చేసిన వారికి కీ ని అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు





టీవీఎస్ వాహనాలను కొనుగోలు చేసిన వారికి తాళాలను అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

### తక్కువ ధరకు కియా కార్లు



ఆటోషోలో రెండు వాహనాలు బుక్ అయ్యాయి. సన్‌రైజ్ కియా కార్లు మార్కెట్‌లో చాలా తక్కువ ధరలకే అమ్మకానికి ఉన్నాయి. ఇందులో నంబర్ వన్ స్థానంలో కియా కంపెనీ ఉన్నది. ప్రారంభ ధర రూ. 7 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఉన్నాయి. డీజిల్ వెర్షన్‌లో లీటర్‌కు 24 కి.మీ., పెట్రోల్ వెర్షన్‌లో లీటర్‌కు 19 కి.మీ. ఇస్తాయి.

**- రవికిరణ్ గౌడ్,** సన్‌రైజ్ కియా మేనేజింగ్ డైరెక్టర్

### ఆటోషో చాలా బాగుంది.



ఆటోషో చాలా బాగుంది. అన్ని కంపెనీలు ఒకే వేదిక వద్దకు రావడంతో కొనుగోలుదారులు సులువుగా అందుబాటు ధరల్లో వాహనాలను కొనే అవకాశం లభించింది. 100 శాతం ఆన్‌రోడ్ ప్రైస్ అందుబాటులోకి తీసుకువచ్చాం. యూబీఐ ఆధ్వర్యంలో వాహనాలకు 8.08 శాతం వడ్డీ కల్పిస్తున్నాం. హౌసింగ్‌లోన్‌కు 8.35, పర్సనల్‌లోన్ 11.25 శాతం వడ్డీతో రుణాలు ఇస్తున్నాం.

**- ప్రశాంత్,** యూబీఐ అసిస్టెంట్ మేనేజర్

### వాహనాలను ఆసక్తిగా తిలకించారు



ఆటోషోలోని స్టాళ్లలో అన్ని రకాల రాయల్ ఎన్‌ఫీల్డ్ మోడళ్ల బైక్‌లను ప్రదర్శనకు ఉంచాం. సందర్శకులు లేటెస్ట్ మోడళ్ల బైక్‌లను ఆసక్తిగా తిలకించారు. బైక్‌లను టెస్ట్ డ్రైవ్ చేశారు. రూ. 1.90 లక్షల నుంచి రూ. 4.60 లక్షల వరకు ధరలు అందుబాటులో ఉన్నాయి.

**రమేశ్,** రాయల్ ఎన్‌ఫీల్డ్ సేల్స్ మేనేజర్ (దేవీ ఆటోమోబైల్స్)

### అందుబాటులో చాలా వెరైటీలు..



ఆటోషోకు మంచి స్పందన లభించింది. సాయిరాం హోండా ఆధ్వర్యంలో చాలా వెరైటీ వాహనాలను స్టాళ్లలో ప్రదర్శించాం. సరసమైన ధరలకు వాహనాలు అందుబాటులో ఉన్నాయి. రూ. 90 వేల నుంచి రూ. 1 లక్షా 80 వేల వరకు వివిధ మోడళ్లలో వాహనాల అందుబాటులో ఉంచాం.

**- వంశీ,** సాయిరాం హోండా సేల్స్ మేనేజర్

### వందల మంది టెస్ట్ డ్రైవ్ చేశారు



చెతక్ కంపెనీ ఆధ్వర్యంలో వివిధ రకాల మోడళ్ల స్కూటీలను ప్రదర్శనకు ఉంచాం. లేటెస్ట్ లుక్‌తో అన్ని రకాల రంగుల్లో ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులో ఉంచాం. చెతక్ వాహనాలపై సందర్శకులు ఆసక్తి కనబర్చారు. వందల మంది వాహనాలను టెస్ట్ డ్రైవ్ చేశారు. రూ. 1.16 లక్షల నుంచి రూ. 1.45 లక్ష వరకు ధరలు ఉన్నాయి.

**- వేణుగోపాల్,** చెతక్ మేనేజింగ్ డైరెక్టర్ (విజయ్ గణపతి ఆటోమొబైల్స్)



మారుతీ కమర్షియల్ వాహనాన్ని పరిశీలిస్తున్న సందర్శకులు



నిస్సాన్ కారు కొనుగోలు చేసిన వ్యక్తి నుంచి చెక్‌ను అందుకుంటున్న కంపెనీ ప్రతినిధులు



అతర్ ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేసిన వారికి కీ అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు



అతర్ వాహనాన్ని టెస్ట్ డ్రైవ్ చేస్తున్న ఓ కుటుంబం

### సరికొత్త మోడళ్లలో వాహనాలు



ఆటోషో అద్భుతంగా కొనసాగింది. నిస్సాన్ కంపెనీ ఆధ్వర్యంలో సరికొత్త మోడల్స్ కార్లను ప్రదర్శనకు ఉంచాం. కార్లకు మంచి స్పందన లభించింది. రూ. 7.28 లక్షల నుంచి రూ. 14.44 లక్షల వరకు ధరలు ఉన్నాయి.

**ఇషాక్,** లక్షి నిస్సాన్ అసిస్టెంట్ మేనేజర్

### మంచి స్పందన లభించింది



ఆటోషోకు మంచి స్పందన లభించింది. సందర్శకులు చాలా మంది వాహనాలను టెస్ట్ డ్రైవ్ చేసి, వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ. 7 లక్షల నుంచి రూ. 22 లక్షల వరకు సరికొత్త మాడళ్లలో అందుబాటులో ఉన్నాయి.

**- వినయ్‌కుమార్,** గ్రీన్ హోండా సేల్స్ మేనేజర్

### అందుబాటులో ఎలక్ట్రికల్ కార్లు



కార్లలో అమ్మకాల్లో టాటా కంపెనీ దూసుకుపోతున్నది. అత్యాధునిక ఎలక్ట్రానిక్ కార్లు అందుబాటులో ఉన్నాయి. రూ. 4.99 లక్షల నుంచి రూ. 23 లక్షల ధరలో కార్లు అందుబాటులో ఉన్నాయి.

**జనార్దన్,** టాటా సేల్స్ ఎగ్జిక్యూటివ్ (శ్రీ వెంకటేశ్వర మోటార్స్)

### సామాన్యులకు అందుబాటు ధరలో..



సామాన్య ప్రజలకు సరసమైన ధరల్లో హుందాయ్ కార్లు అందుబాటులో ఉన్నాయి. రూ. 5.90 లక్షల నుంచి రూ. 21.39 లక్షల వరకు ధర పలుకుతున్నాయి. అత్యాధునిక టెక్నాలజీ, ఆకర్షణీయమైన స్టైళ్లలో కార్లు అందుబాటులో ఉన్నాయి. ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తున్నాం.

**- భగత్‌గౌడ్,** సేల్స్ విభాగం (ప్రకాశ్ హుందాయ్)

---



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో.. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- తల్లీకొడుకు దుర్మరణం : మరో ఇద్దరికి గాయాలు
- భిక్కనూరు వద్ద ఘటన
- మృతులు బాన్సువాడ వాసులు
- పుట్టిన రోజున మృతిచెందిన అక్షయ్

11